BOOKLET **B**

## PART - I : CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. Divergent thinking is characterized by:

(1) Following a step-by-step approach in problem-solving.
(2) Finding the single correct solution to the problem.
(3) Focusing on logical reasoning and deductive thinking.
(4) Generating multiple solutions or ideas to a problem.

విభిన్న ఆలోచన లక్షణం

(1) సమస్య పరిష్కారంలో సోపానాల వారీ విధానాన్ని అనుసరించడం.
(2) సమస్యకు ఒకటే సరైన పరిష్కారాన్ని కనుగొనడం.
(3) తార్కిక వివేచన, నిగమనాత్మక ఆలోచనలపై దృష్టి పెట్టడం.
(4) సమస్యకు బహుళ పరిష్కారాలు లేదా ఆలోచనలను సృష్టించడం.

2. From the following, the parenting style that is characterized by high levels of warmth and support along with clear and consistent rules.

(1) Permissive
(2) Authoritarian
(3) Authoritative
(4) Laissez-faire

కింది వాటి నుండి, స్పష్టమైన మరియు స్థిరమైన నియమాలతో పాటు అధిక స్థాయి ఆప్యాయత, మద్దతుతో కూడిన తల్లిదండ్రుల పెంపక శైలి

(1) అనుమతించే
(2) అధికారపూర్వక
(3) బాధ్యతాయుత
(4) లైసెజ్-ఫెయిర్

3. The method that involves self-reflection and examination of one's own thoughts and experiences

(1) Observation
(2) Interview
(3) Case study
(4) Introspection

ఒకరి స్వంత ఆలోచనలు, అనుభవాల స్వీయప్రతిబింబాలను పరీక్షించుకొనే పద్ధతి

(1) పరిశీలన
(2) పరిపృచ్ఛ
(3) వ్యక్తి అధ్యయన పద్ధతి
(4) అంతః పరీక్షణ

4. Gestalt psychology as an approach to learning emphasizes:

(1) The organization and perception of information as a whole.
(2) The role of innate cognitive structures in learning.
(3) The importance of observational learning and modelling.
(4) The influence of environmental stimuli and rewards on behaviour.

గెస్టాల్ట్ సైకాలజీ అభ్యసన ఉపగమంగా దీనిని ఉద్ఘాటిస్తుంది.

(1) సమాచారాన్ని మొత్తంగా గ్రహించి, వ్యవస్థీకరించడం
(2) అభ్యసనంలో స్వతఃసిద్ధ సంజ్ఞానాత్మక నిర్మితుల పాత్ర
(3) పరిశీలనాత్మక అభ్యసనం, నమూనాల ప్రాముఖ్యత
(4) ప్రవర్తనపై పరిసర ఉద్దీపనలు, బహుమతుల ప్రభావం

5. A child is denied admission into Class VIII in neighbourhood school. State whether the act of school is appropriate as per the RTE Act, 2009.

(1) The school can deny admission as free and compulsory education is recommended only upto Primary Level.

(2) The school can deny admission as the child is not meeting the standards of the school.

(3) The school cannot deny admission as the child is entitled for free and compulsory education till completion of Elementary Education.

(4) The school can deny the admission as the child approached the school in the middle of the academic year.

ఒక పిల్లవాడికి నివాస సమీప పాఠశాలలో VIII తరగతిలో ప్రవేశం నిరాకరించబడింది. RTE చట్టం, 2009 ప్రకారం పాఠశాల చర్య సముచితంగా ఉందో లేదో తెలపండి.

(1) ఉచిత మరియు నిర్బంధ విద్య ప్రాథమిక స్థాయి వరకు మాత్రమే సిఫార్సు చేయబడినందున పాఠశాల ప్రవేశాన్ని తిరస్కరించవచ్చు.

(2) పిల్లవాడు పాఠశాల ప్రమాణాలను కలిగిలేనందున పాఠశాల ప్రవేశాన్ని తిరస్కరించవచ్చు.

(3) ఎలిమెంటరీ విద్య పూర్తయ్యే వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యకు అర్హత ఉన్నందున పాఠశాల ప్రవేశాన్ని నిరాకరించరాదు.

(4) విద్యా సంవత్సరం మధ్యలో పిల్లవాడు పాఠశాలలో చేరుటకు వచ్చినందున పాఠశాల ప్రవేశాన్ని తిరస్కరించవచ్చు.

6. According to NCF - 2005, Critical Pedagogy facilitates students to make collective decisions in this way.

(1) as per the views of intelligent students.

(2) through open discussion and recognizing multiple views.

(3) by following instructions of a teacher.

(4) by reading textbooks.

NCF - 2005 ప్రకారం, విమర్శనాత్మక బోధన సమిష్టి నిర్ణయాలు తీసుకునేలా విద్యార్థులకు ఈ విధంగా వీలు కల్పిస్తుంది.

(1) తెలివైన విద్యార్థుల అభిప్రాయాల ప్రకారం

(2) బహిరంగ చర్చ, బహుళ అభిప్రాయాలను గుర్తించడం ద్వారా

(3) ఉపాధ్యాయుని సూచనను అనుసరించడం ద్వారా

(4) పాఠ్యపుస్తకాలను చదవడం ద్వారా

7. The RPWD Act, 2016 stands for:
(1) Rehabilitation and Promotion of Well-being of Disabled Act, 2016.
(2) Rights of Persons with Disabilities Act, 2016.
(3) Rehabilitation and Protection of Well-being of Disabled Act, 2016.
(4) Rights and Privileges of Well-being of Disabled Act, 2016.

RPWD చట్టం, 2016 అంటే:
(1) రీహాబిలిటేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ వెల్-బీయింగ్ ఆఫ్ డిసేబుల్డ్ ఆక్ట్, 2016
(2) రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్ ఆక్ట్, 2016
(3) రీహాబిలిటేషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ వెల్-బీయింగ్ ఆఫ్ డిసేబుల్డ్ ఆక్ట్, 2016
(4) రైట్స్ అండ్ ప్రివిలేజెస్ ఆఫ్ వెల్-బీయింగ్ ఆఫ్ డిసేబుల్డ్ ఆక్ట్, 2016

8. Project-based learning encourages students to:
(1) Memorize information for standardized tests.
(2) Listen passively and take notes during lectures.
(3) Work independently without collaboration or teamwork.
(4) Develop and apply knowledge to authentic, real-world situations.

ప్రకల్పన ఆధారిత అభ్యసనం విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహిస్తుంది.
(1) ప్రామాణిక నికషల కొరకు సమాచారాన్ని కంఠస్థం చేయుట.
(2) ఉపన్యాసాలు వినేటప్పుడు నిష్క్రియాత్మకంగా విని నోట్స్ తీసుకొనుట.
(3) జట్టుపని లేదా సహకారం లేకుండా స్వతంత్రంగా పని చేయుట.
(4) ప్రామాణికమైన, వాస్తవ-ప్రపంచ పరిస్థితులలో జ్ఞానాన్ని పెంపొందించుకొని అన్వయించుట.

9. From the following, identify the statement that promotes study habits of children.
(1) Inefficient time management and procrastination.
(2) Lack of motivation and interest in the subject matter.
(3) Preparation of a study schedule and implementing without deviation.
(4) Inadequate access to learning resources and materials.

క్రింది వానిలో, పిల్లల అధ్యయన అలవాట్లను పెంపొందించే స్టేట్మెంట్‌ను గుర్తించండి.
(1) అసమర్థ సమయ నిర్వహణ, వాయిదా వేయడం.
(2) విషయంపై ప్రేరణ, ఆసక్తి లేకపోవడం.
(3) అధ్యయన షెడ్యూల్‌ను తయారు చేసుకొని, యథావిధిగా అమలు చేయడం.
(4) అభ్యసన వనరులు, సామగ్రి తగినంత అందుబాటులో లేకపోవడం.

10. In a teacher-centric paradigm of organizing learning, the primary focus is on :
(1) Creating a learner-centred environment.
(2) Facilitating collaborative learning among students.
(3) Promoting independent learning and self-direction.
(4) Providing explicit instruction and guidance from the teacher.

ఉపాధ్యాయ-కేంద్రీకృత నమూనాలో, అభ్యసనాన్ని వ్యవస్థీకరించుటలో ప్రాథమిక దృష్టి దీనిపై ఉంటుంది.
(1) అభ్యాసక-కేంద్రీకృత పరిసరాలను సృష్టించడం.
(2) విద్యార్థుల మధ్య సహచర అభ్యాసాన్ని సులభతరం చేయడం.
(3) స్వతంత్ర అభ్యసనంను ప్రోత్సహించి, స్వీయ దిశను ఇవ్వడం.
(4) ఉపాధ్యాయుని నుండి స్పష్టమైన బోధన, మార్గదర్శకత్వంను అందించడం.

11. Vygotsky's concept of the Zone of Proximal Development (ZPD) refers to:
(1) The process of internalizing social interactions and transforming them into individual thoughts.
(2) The range of tasks that a child can accomplish independently.
(3) The difference between what a child can do alone and what the child can do with the help of an adult.
(4) The importance of reinforcement and punishment in learning.

వైగాట్స్కీ 'ది జోన్ ఆఫ్ ప్రాక్సిమల్ డెవలప్‌మెంట్ (ZPD)' భావన దీనిని సూచిస్తుంది.
(1) సామాజిక పరస్పర చర్యలను అంతర్గతీకరించే ప్రక్రియ, వాటిని వ్యక్తిగత ఆలోచనలుగా మార్చడం.
(2) పిల్లవాడు స్వతంత్రంగా చేయగలిగిన కృత్యాల శ్రేణి.
(3) పిల్లవాడు స్వతహాగా చేయగలిగే దానికి, పెద్దవారి సహాయంతో చేయగలిగే దానికి మధ్య వ్యత్యాసం.
(4) అభ్యసనంలో పునర్బలనం, శిక్షల ప్రాముఖ్యత.

12. Erikson's Psychosocial stage of 3 to 6 years is characterised by the central conflict of :
(1) Initiative vs guilt.
(2) Trust vs mistrust.
(3) Autonomy vs shame and doubt.
(4) Identity vs role confusion.

ఎరిక్సన్ ప్రకారం, 3 నుండి 6 సంవత్సరాల వరకు ఉండే మనో-సాంఘిక దశ ప్రధాన సంఘర్షణ లక్షణం
(1) చొరవ vs. అపరాధం
(2) నమ్మకం vs. అపనమ్మకం
(3) స్వయంప్రతిపత్తి vs. సిగ్గు, సంశయం
(4) గుర్తింపు vs. పాత్ర సందిగ్ధత

13. Physical and motor development in infancy is characterised by.
(1) The development of abstract thinking and problem-solving skills.
(2) Rapid brain development and language acquisition.
(3) Gross and fine motor skill development such as crawling and grasping.
(4) The emergence of self-awareness and identity formation.

శైశవంలో శారీరక, చలనాత్మక వికాస లక్షణం
(1) అమూర్త ఆలోచన మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల వికాసం
(2) వేగవంతమైన మెదడు వికాసం, భాషా సముపార్జన
(3) పాకడం, పట్టుకోవడం వంటి స్థూల, సూక్ష్మ చలనాత్మక నైపుణ్యాల వికాసం
(4) స్వీయ-అవగాహన, గుర్తింపు ఏర్పడటం

14. A student of Class VII is following rules of the school to maintain social order though not satisfied with the said rules. The student is in this level of Kohlberg's Moral Development.
(1) Pre-Conventional
(2) Pre-moral
(3) Conventional
(4) Post-Conventional

ఒక VII వ తరగతి విద్యార్థి పాఠశాల నియమాలతో తృప్తి చెందనప్పటికీ, సామాజిక నిబంధనలను పాటించుటకు పాఠశాల నియమాలను అనుసరిస్తున్నాడు. ఆ విద్యార్థి కోల్‌బర్గ్ నైతిక వికాసంలోని ఈ స్థాయిలో ఉన్నాడు.
(1) పూర్వ సాంప్రదాయ
(2) పూర్వనైతిక
(3) సాంప్రదాయ
(4) ఉత్తర-సాంప్రదాయ

15. A child learns to walk by falling, getting up, walking and again falling and getting up repeatedly. The principle of development involved here is :

(1) Spiral
(2) Cephalo-caudal
(3) Proximo-distal
(4) Cumulative

ఒక పిల్లవాడు పడిపోవడం, లేవడం, నడవడం మరల పదేపదే పడిపోవడం, లేవడం ద్వారా నడకను నేర్చుకుంటాడు. ఇక్కడ ఇమిడి ఉన్న వికాస సూత్రం

(1) సర్పిల
(2) శిరః పాదభిముఖ
(3) సమీప దూరస్థ
(4) సంచిత

16. According to Piaget, assimilation refers to :

(1) The process of reinforcing behaviour through rewards and punishments.
(2) Incorporating new information into existing mental schemas.
(3) Modifying existing mental schemas to accommodate new information.
(4) The process of observing and imitating others' behaviour.

పియాజె ప్రకారం, సాంశీకరణం దీనిని సూచిస్తుంది.

(1) బహుమతులు, శిక్షల ద్వారా ప్రవర్తనను పునర్బలనం చేసే ప్రక్రియ.
(2) కొత్త సమాచారాన్ని ఇప్పటికే ఉన్న మానసిక స్కీమాలలో చేర్చడం.
(3) కొత్త సమాచారానికి అనుగుణంగా ఇప్పటికే ఉన్న మానసిక స్కీమాలను సవరించడం.
(4) ఇతరుల ప్రవర్తనను గమనించి అనుకరించే ప్రక్రియ.

17. The Non-directive approach of counselling was the contribution of :

(1) Carl Rogers
(2) Adler
(3) Jung
(4) Sigmund Freud

అనిర్దేశక మంత్రణ ఉపగమం వీరి ప్రతిపాదన

(1) కార్ల్ రోజర్స్
(2) అడ్లెర్
(3) జంగ్
(4) సిగ్మండ్ ఫ్రాయిడ్

18. A teacher assesses different aspects of students' development like conduct, interest, personality, gross and fine motor abilities, learning etc. In this case, the teacher is assessing the development of the students in these domains

(1) Cognitive & Affective.
(2) Cognitive & Conative.
(3) Cognitive, Psycho-motor & Affective.
(4) Affective & Psycho-motor.

ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల వికాసానికి సంబంధించిన ప్రవర్తన, ఆసక్తి, మూర్తిమత్వం, స్థూల, సూక్ష్మ చలనాత్మక సామర్థ్యాలు, అభ్యసనం మొదలైన విభిన్న అంశాలను అంచనా వేస్తాడు. ఈ సందర్భంలో, ఉపాధ్యాయుడు విద్యార్థుల వికాసాన్ని ఈ రంగాలలో మదింపు చేస్తున్నాడు.

(1) సంజ్ఞానాత్మక & భావావేశ
(2) సంజ్ఞానాత్మక & కొనేటివ్
(3) సంజ్ఞానాత్మక, మానసిక చలనాత్మక & భావావేశ
(4) భావావేశ & మానసిక చలనాత్మక

19. Among the following statements, identify that is correct about development.

(1) Development is primarily determined by environmental factors.

(2) Development is a process that occurs only in childhood.

(3) Development is solely influenced by genes.

(4) Development occurs throughout the lifespan.

కింది స్టేట్‌మెంట్‌లలో, వికాసం గురించి సరైన దానిని గుర్తించండి.

(1) వికాసం ప్రధానంగా పరిసర కారకాలచే నిర్ణయించబడుతుంది.

(2) వికాసం అనేది బాల్యంలో మాత్రమే జరిగే ప్రక్రియ.

(3) వికాసం కేవలం జన్యువులచే ప్రభావితమవుతుంది.

(4) జీవితకాలమంతా వికాసం జరుగుతుంది.

20. In Pavlov's classical conditioning experiments, the Unconditioned Stimulus is :

(1) The dog.

(2) The bell.

(3) The food.

(4) The salivation response.

పావ్లోవ్ సాంప్రదాయ నిబంధన ప్రయోగాలలో, నిర్నిబంధిత ఉద్దీపన

(1) కుక్క

(2) గంట

(3) ఆహారం

(4) లాలాజల ప్రతిస్పందన

21. The person who conducted the research on "Forgetting" :

(1) Binet

(2) Galton

(3) Spearman

(4) Ebbinghaus

'విస్మృతి' అనే అంశంపై పరిశోధన చేసిన వ్యక్తి

(1) బినె

(2) గాల్టన్

(3) స్పియర్మాన్

(4) ఎబ్బింగ్‌హాస్

22. The Principle of Readiness states that:

(1) Developmental readiness is not a significant factor in learning.

(2) Individuals are always ready to learn any concept.

(3) Learning should occur in a structured and rigid manner.

(4) Individuals learn best when they are developmentally prepared.

సంసిద్ధత సూత్రం ఇలా పేర్కొంటుంది.

(1) అభ్యసించడంలో వికాసపర సంసిద్ధత ముఖ్యమైన అంశం కాదు.

(2) వ్యక్తులు ఏదైనా భావనను అభ్యసించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.

(3) అభ్యసనం నిర్మాణాత్మక, కఠిన పద్ధతిలో జరగాలి.

(4) వ్యక్తులు వికాస పరంగా సంసిద్ధమైనప్పుడు వారు ఉత్తమంగా అభ్యసిస్తారు.

23. The spiral curriculum suggests that :
(1) Concepts and topics should be revisited and built upon over time.
(2) Learning should be organized in a linear and sequential manner.
(3) Instruction should focus solely on the acquisition of basic skills.
(4) Teachers should provide detailed explanations and demonstrations.

సర్పిలా విద్యా ప్రణాళిక దీనిని సూచిస్తుంది.
(1) భావాలను, అంశాలను తిరిగి సందర్శించి, కాలక్రమేణ నిర్మించబడాలి.
(2) అభ్యసనను రేఖీయంగా, వరుసక్రమంలో వ్యవస్థీకరించాలి.
(3) బోధన ప్రాథమిక నైపుణ్యాల సముపార్జనపై మాత్రమే దృష్టి పెట్టాలి.
(4) ఉపాధ్యాయులు వివరణాత్మక వివరణ, ప్రదర్శనలను అందించాలి.

24. The Elements of Planning in teaching include:
(1) Implementing instruction based on students' performance during class room teaching.
(2) Setting objectives, selecting content, and organizing learning experiences.
(3) Reacting to students' immediate needs and interests.
(4) Following a rigid and fixed lesson plan.

బోధన ప్రణాళికలో ఈ అంశాలు వుండవలసి ఉంటుంది.
(1) బోధన అభ్యసన సమయంలో, విద్యార్థుల నిష్పాదన ఆధారంగా బోధనను అమలు చేయడం.
(2) లక్ష్యాలను నిర్దేశించడం, విషయాన్ని ఎంచుకోవడం, అభ్యసన అనుభవాలను నిర్వహించడం.
(3) విద్యార్థుల తక్షణ అవసరాలు, ఆసక్తుల పట్ల ప్రతిస్పందించడం.
(4) కఠినమైన, స్థిరమైన పాఠ్య ప్రణాళికను అనుసరించడం.

25. A well-planned lesson helps teachers to :
(1) avoid the need for formative assessments and feedback.
(2) maintain strict control and discipline in the classroom.
(3) ensure that all students achieve high grades and scores.
(4) facilitate student engagement and active learning.

ఉత్తమ ప్రణాళిక కలిగిన పాఠం ఉపాధ్యాయులకు ఇలా సహాయపడుతుంది.
(1) నిర్మాణాత్మక మదింపు, పరిపుష్టం అవసరాన్ని నివారించుటకు.
(2) తరగతి గదిలో కఠినమైన నియంత్రణ, క్రమశిక్షణను నిర్వహించుటకు.
(3) విద్యార్థులందరూ అత్యధిక గ్రేడ్‌లు, గణనలను సాధించేలా నిర్ధారించుటకు.
(4) విద్యార్థుల నిమగ్నతను, చురుకైన అభ్యసనాన్ని సులభతరం చేయుటకు.

26. An attribute of a good facilitator in teaching is:
(1) Rigid control and discipline in the classroom.
(2) Empathy and understanding of students' individual needs.
(3) Strict adherence to a fixed and inflexible teaching style.
(4) Promotion of competition and comparison among students.

బోధనలో మంచి ఫెసిలిటేటర్ లక్షణం
(1) తరగతి గదిలో కఠినమైన నియంత్రణ, క్రమశిక్షణ.
(2) విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అవగాహన చేసుకొని, సహానుభూతిని చూపించుట.
(3) స్థిరమైన, కఠినమైన బోధనా శైలికి కట్టుబడి ఉండుట.
(4) విద్యార్థుల మధ్య పోటీ, పోలికను ప్రోత్సహించుట.

27. One of the following is an example of an affective learning.
(1) Displaying empathy and understanding towards others.
(2) Memorizing and reciting a poem.
(3) Solving complex mathematical equations.
(4) Demonstrating proper technique in playing cricket.

కింది వాటిలో భావావేశ అభ్యసనానికి ఒక ఉదాహరణ
(1) ఇతరుల పట్ల అవగాహన, సహానుభూతిని ప్రదర్శించడం
(2) ఒక పద్యాన్ని కంఠస్థం చేసి, వల్లెవేయడం
(3) సంక్లిష్ట గణిత సమీకరణాలను పరిష్కరించడం
(4) క్రికెట్ ఆడటంలో సరైన టెక్నిక్‌ని ప్రదర్శించడం

28. This type of forgetting occurs when new information interferes with the recall of previously learned information.
(1) Retrieval failure.
(2) Retroactive interference.
(3) Proactive interference.
(4) Decay.

గతంలో నేర్చుకున్న సమాచారాన్ని పునః స్మరణ చేయుటలో కొత్త సమాచారం జోక్యం చేసుకున్నప్పుడు ఈ రకమైన విస్మృతి సంభవిస్తుంది.
(1) జ్ఞప్తికి తెచ్చుకోవడంలో వైఫల్యం
(2) తిరోగమన జోక్యం
(3) పురోగమన జోక్యం
(4) క్షీణత

29. The factor that has minimal influence in the transfer of learning.
(1) The diversity in learning material.
(2) The similarity of contexts and tasks.
(3) Learner's motivation and interest.
(4) Previous experience and knowledge in both contexts.

అభ్యసన బదలాయింపులో అతి తక్కువ ప్రభావం చూపే కారకం
(1) అభ్యసన సామగ్రిలో వైవిధ్యత
(2) కృత్యాలు, సందర్భాల మధ్య సారూప్యత
(3) అభ్యాసకుని ప్రేరణ, ఆసక్తి
(4) రెండు సందర్భాలలోని పూర్వ అనుభవం, జ్ఞానం

30. Individualized Educational Programme (IEP) is an educational approach that :
(1) Focuses exclusively only on the academic achievement and test scores.
(2) Provides separate educational plan based on child's special needs.
(3) Excludes children with disabilities from the general education system totally.
(4) Aims to design common instruction and environment to meet the needs of all special learners present in a class.

ఇండివిజువలైజ్డ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్ (IEP) అనేది ఈ విధమైన విద్యా ఉపగమం
(1) నికష, గణన, విద్యా విషయక సాధనపై మాత్రమే ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది.
(2) పిల్లల ప్రత్యేక అవసరాల ఆధారంగా ప్రత్యేక విద్యా ప్రణాళికను అందిస్తుంది.
(3) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ విద్యా విధానం నుండి పూర్తిగా మినహాయిస్తుంది.
(4) తరగతిలో ఉన్న ప్రత్యేక అభ్యాసకులందరి అవసరాలను తీర్చడానికి సాధారణ బోధన, పర్యావరణ రూపకల్పనే లక్ష్యం.

## PART - II : TELUGU (Language - I)

31. చెలిక్ష్య శిల్పం ఉన్న చోటు
(1) నేషనల్ మ్యూజియం
(2) స్టేట్ ఆర్కియాలజీ మ్యూజియం, తెలంగాణ
(3) శివాజీ మహారాజ్ వస్తు సంగ్రహాలయం
(4) సాలార్‌జంగ్ మ్యూజియం

32. 'చదువని వాడజ్ఞుండగు' అన్న కవి
(1) మారన
(2) నన్నయ
(3) పోతన
(4) ఎర్రన

33. వేంకట నరసింహ కవి రచన
(1) కుమ్మారి శతకం
(2) గాంధీతాత శతకం
(3) భరత సింహం శతకం
(4) కుమార శతకం

34. సమ్మక్క గాయపడ్డ చోటు
(1) జంపన్న వాగు
(2) పిల్ల గద్దె
(3) చిలకల గుట్ట
(4) తల్లి గద్దె

35. 'అళి' పదానికి అర్థం
(1) భూమి
(2) వికసనం
(3) చీకటి
(4) వరుస

36. 'పులి' పర్యాయ పదం కానిది
(1) పుండరీకం
(2) వ్యాఘ్రం
(3) కేసరి
(4) శార్దూలం

37. 'పృథ్వి' వికృతి పదం
(1) పుడమి
(2) భూమి
(3) నేల
(4) ధర

38. 'గోవు' నానార్థాన్ని గుర్తించండి.
(1) సంపద
(2) మారేడు
(3) సరస్వతి
(4) తల్లి

39. 'ఉదధి' పదానికి అర్థం
(1) అగ్ని
(2) వాయువు
(3) సముద్రం
(4) ఆకాశం

40. 'గీత సినిమా చూసింది.' ఈ వాక్యం ఏ కాలంలో ఉంది?
(1) తద్ధర్మ కాలం
(2) వర్తమాన కాలం
(3) భూతకాలం
(4) భవిష్యత్ కాలం

41. కింది పదాలలో అంతఃస్థాన్ని గుర్తించండి.
(1) జలం
(2) శక్తి
(3) పంజర
(4) తల

42. 'గోదావరి నదిలో నీరు నిండుగా ఉన్నవి'. ఈ వాక్యంలో గీతగీసిన అక్షరం ఏ విభక్తిని తెలుపుతుంది.
(1) పంచమీ విభక్తి
(2) సప్తమీ విభక్తి
(3) షష్ఠీ విభక్తి
(4) ద్వితీయా విభక్తి

43. 'ఆహా' అనే పదం
(1) ఆశ్చర్యార్థక పదం
(2) నపుంసక లింగం
(3) ఏకవచనం
(4) అవ్యయం

44. కింది పదాలలో ద్వంద్వ సమాస పదం
(1) కష్టసుఖాలు
(2) దేశభక్తి
(3) గురుదక్షిణ
(4) త్రికాలాలు

**45-49.** అపరిచిత పద్యం

సూచన : ఇచ్చిన పద్యమును చదివి క్రిందనున్న ప్రశ్నలకు జవాబు ఇవ్వండి.

కం. దగ్గర కొండెము సెప్పెడు
ప్రెగ్గడ పలుకులకు రాజు ప్రియుడై మరితా
నెగ్గు ప్రజ కాచరించుట
బొగ్గులకై కల్పతరువు బొడుచుట సుమతీ

**45.** రాజు దేనికి ప్రియం కారాదు?

(1) విజయ కాంక్షకు

(2) ఆశ్రితుల మాటలకు

(3) రాణుల వలపులకు

(4) మంత్రుల చాడీలకు

**46.** 'కల్పతరువు' ను ఎవరితో పోల్చాడు?

(1) ధనంతో

(2) రాజుతో

(3) మంత్రితో

(4) ప్రజలతో

**47.** రాజు ఎవరికి కీడు చేయకూడదు?

(1) మిత్రులకు

(2) సైనికులకు

(3) జనులకు

(4) నమ్ముకున్నవారికి

**48.** కల్పవృక్షమును దేనికొరకు నరకకూడదు అని కవి అన్నాడు?

(1) ఇంటికొరకు

(2) వంటచెరుకు కొరకు

(3) బొగ్గుల కొరకు

(4) కట్టెల కొరకు

**49.** ఈ పద్యం యొక్క శతక కర్త ఎవరు?

(1) భద్రభూపాలుడు

(2) భర్తృహరి

(3) వేమా రెడ్డి

(4) శ్రీ నృసింహకవి

**50–54.** అపరిచిత గద్యం - కింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

కథలంటే పిల్లలు చెవి కోసుకుంటారు. కథలు చెప్పటం ఒక కళ. హావభావాలతో స్వరం మారుస్తూ, కథ చెబుతుంటే దానిని వింటున్నట్లు కాక ఆ పాత్రలు మనముందే ఉన్నట్లు అనిపిస్తుంది. కథలు పిల్లలను అద్భుతమైన ప్రపంచంలోకి తీసుకు వెళతాయి. పాశ్చాత్య దేశాలలో మౌఖికంగా చెప్పుకునే కథలు గ్రంథస్థమై అనేక రూపాలలో ఎంతోకాలంనుండి వెలువడుతున్నాయి. పిల్లలు చిన్న వాళ్ళే కాని వాళ్ళలో అనంతమైన కుతూహలం, పరిశీలన, పరిశోధన, తెలుసుకోవాలనే తపన ఉంటాయి.

భౌతిక ప్రపంచం గురించే కాకుండా సామాజిక వ్యవస్థ, మానవ సంబంధాలు, ప్రవర్తన నియమావళి మొదలైనవన్నీ పిల్లలను ఆకర్షిస్తాయి. ఆటపాటలలో, కథలలో పిల్లలు వీటిని అన్వేషిస్తుంటారు. పిల్లలు ఈ అన్వేషణలో 'ఇలా ఉండాలి', 'ఇలా చేయాలి' అని మనం చెప్పడం కంటే నిర్ణయాలు వారే తీసుకునేలా వదిలేయాలి. ఈ కోణంలో చూసినప్పుడు కాలానికి నిలబడిన కథలన్నీ ఎంతో అమూల్యమైనవి. కథల వివరాలలో విస్తృతిలో మార్పులు చేసుకోవచ్చు కాని వాటి మూలరూపాలను అలాగే ఉంచాలి.

కథలను విశ్లేషించకూడదు. మంచి, చెడు నీతి తేల్చి చెప్పకూడదు. కథలను చెప్పడం వరకే మనవంతు. నేర్చుకోవడం అనేది అంతర్లీనంగా, అంతర్గతంగా ఉండాలి.

**50.** 'చెవికోసుకోవడం' అనే పదం

(1) జాతీయం
(2) సామెత
(3) లోకోక్తి
(4) జంటపదం

**51.** కథలు కాలానికి నిలబడటానికి కారణమేమిటి?

(1) పిల్లలు నిర్ణయాలను సొంతంగా తీసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి
(2) కథలంటే పిల్లలకు ఇష్టం కాబట్టి
(3) కథలు నీతిని అందిస్తాయి కాబట్టి
(4) కథలలో పిల్లల ప్రపంచం ఉంటుంది కాబట్టి

**52.** ఈ పేరాలో 'ఉత్సుకత' అనే పదానికి సమానార్థక పదం ఏది?

(1) పరిశీలన
(2) అన్వేషణ
(3) పరిశోధన
(4) కుతూహలం

**53.** కథల విషయంలో మనం చేయాల్సిన పని

(1) నేర్చుకోవడం పిల్లలకు వదిలేయాలి.
(2) కథలను విశ్లేషించాలి.
(3) మంచి, చెడులని చెప్పాలి.
(4) కథలోని నీతిని వివరించాలి.

**54.** 'మౌఖికం' అంటే అర్థం

(1) ముఖకవళికలతో చెప్పడం
(2) గేయాల ద్వారా చెప్పడం
(3) హావభావాలతో చెప్పడం
(4) నోటితో చెప్పడం

# TELUGU METHODOLOGY

55. ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలు, నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, గాథలు ఒక తరం నుండి మరొకతరానికి భాష ద్వారా అందించబడుతుందన్న భాషా లక్షణం ఇది.

(1) భాష పరిణామశీలమైనది

(2) భాష సామాజికం

(3) భాష సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక

(4) భాష నిర్మాణాత్మకం

56. 'భాష అనేది ప్రత్యేక నియమాల ఆధారంగా నిర్మించిన ప్రత్యేక వాక్యాల సముదాయం', అని అన్నవారు

(1) సెపైర్

(2) హాకెట్

(3) జాన్ పి. హ్యూస్

(4) నోమ్ చామ్ స్కీ

57. మనస్తత్వశాస్త్రంలోని ప్రవృత్తివాదాన్ని ఇలా అంటారు.

(1) సహజపరిణామవాదం

(2) స్వతఃసిద్ధవాదం

(3) సంపాదనావాదం

(4) ధాతువాదం

58. భాషా సమస్యను పరిష్కరించేందుకు 'త్రిభాషా సూత్రాన్ని' ప్రతిపాదించిన సంవత్సరం

(1) 1968

(2) 1965

(3) 1962

(4) 1964

59. 'చూచు' అనే ధాతువు నుండి చూపుట, చూడుము అనే పదాలు ఉత్పన్నమయ్యాయనే ధాతువాదాన్ని ప్రతిపాదించినవారు -

(1) యాస్కాచార్యుడు

(2) ప్లేటో

(3) మాక్స్ ముల్లర్

(4) స్పెన్సర్

60. క్రింది వానిలో ఊష్మాలు -

(1) ట, ఠ

(2) శ, హ

(3) ల, ళ

(4) జ, ఝ

## PART - III : ENGLISH (Language - II)

61. No one believed Raj at first, but he ............... to be right. Choose the correct option to complete the sentence.
(1) turned away
(2) turned down
(3) turned out
(4) turned up

62. Choose the correct sequence of sentences to make a meaningful paragraph.
P: Swimmers drown, mountaineers fall, skiers are swept away by avalanches and boxers are killed by blows to the head.
Q: Almost all sports carry real risks.
R: Danger, which tests nerves, courage and skill, is an essential element that adds thrill and enjoyment to a sport.
S: A person's skill or experience is no guarantee against disaster.
(1) Q, P, S, R
(2) Q, P, R, S
(3) P, R, S, Q
(4) R, S, P, Q

63. Identify the word that has correct spelling.
(1) octogenarean
(2) repetore
(3) reconnaissance
(4) boulivard

64. The word opposite in meaning to 'alleviation' is :
(1) Magnification
(2) Intensification
(3) Allusion
(4) Aggravation

65. In the following sentence, identify the part that has an error.
How long / are you / learning / English?
A B C D
(1) D
(2) A
(3) B
(4) C

66. Choose the suitable option that explains the underlined expression.
The police left no stone unturned to trace the culprit.
(1) used all available means.
(2) did everything.
(3) interrogated every one.
(4) faced all the challenges.

67. Suresh is usually calm, ............. today he appears rather disturbed. Choose the suitable word to complete the sentence.
(1) also
(2) but
(3) so
(4) despite

68. Choose the suitable option to complete the sentence.
Education is an instrument ............... imparts knowledge and, .......... indirectly controls power.
(1) what, but
(2) who, since
(3) which, therefore
(4) what, therefore

69. Choose the suitable subscription for an informal letter.
(1) Yours faithfully
(2) Yours affectionately
(3) Yours obediently
(4) Yours sincerely

70. Many laws that were passed in various countries over the years now seem ludicrous.
The underlined word means
(1) undeniable
(2) demeaning
(3) obsolete
(4) ridiculous

(71-74) Read the following passage and answer the questions given. Choose the correct option for each question.

The value of a diamond is based on four features - carat, colour, clarity and cut. The size of a diamond is measured by carat weight. There are 100 points in a carat and 142 carats in an ounce. Each point above one carat is more valuable than each one below one carat. A stone which weights more than one carat is more valuable per point than a stone which is smaller than one carat.

The rating of colour begins with D, which means the gem is absolutely colourless, and therefore the most valuable. E and F are almost colourless. The diamonds which are rated D, E and F are good for investment purposes. A stone rated G or J is good for jewellery. The gem which is rated beyond J takes slightly yellowish colour and its grade declines.

The clarity of a diamond is measured in terms of lack of carbon spots, inner flaws and surface marks or blemishes. These are invisible to the common human eye and we cannot assess the brilliance of the diamond with unaided eye. However, gemologists use special instruments to rate a diamond's clarity.

The final characteristic is cut. We can find diamonds in different shapes - round, oval, heart and pear. The diamond should be faced so that light is directed into it and reflects internally many times. A well-cut diamond will separate the light into different colours during reflection. The round shape is the most reflective.

71. The term 'carat' is associated with :
(1) reflection
(2) weight
(3) brightness
(4) cut

72. According to the passage, the clarity of a diamond is not affected by :
(1) colourlessness
(2) inner flaws
(3) carbon spots
(4) blemishes

73. The word 'reflection' in the passage refers to :
(1) The process in which light causes clarity.
(2) The process by which light is sent back.
(3) The process in which light bends.
(4) The process in which light is separated into different colours.

74. These are invisible to the common human eye and we cannot assess the brilliance of the diamond with unaided eye - the underlined word refers to :
(1) Carbon spots, inner flaws and blemishes.
(2) Carbon spots and inner flaws.
(3) Carbon spots, inner flaws and cuts.
(4) Carbon spots and cuts.

75. We didn't meet him for many years. The underlined part has to be replaced by :
(1) will not have met
(2) haven't met
(3) hasn't met
(4) hadn't met

76. There is no need to rake up an old dispute. The underlined expression means :
(1) Return
(2) Forget
(3) Forgive
(4) Revive

77. His courage won him honour. The underlined word is a/an
(1) Quantifier
(2) Adverb
(3) Adjective
(4) Noun

78. Calligraphy is a ............. style of handwriting often used for formal greetings, announcements and invitations. Choose the suitable word to complete the sentence.
(1) legible
(2) decoding
(3) decorative
(4) authentic

79. The house was ........... when the owner was on holiday. Choose the correct option to complete the sentence.
(1) broken up
(2) broken off
(3) broken into
(4) broken down

80. What makes these holes? The sentence can be written as :
(1) What these holes are made by?
(2) What are these holes made?
(3) What these holes are made?
(4) What are these holes made by?

81. "The children had better go to bed early," Maya said. The sentence can be written as :
(1) Maya said that the children should be better go to bed early.
(2) Maya said that the children had better to go to bed early.
(3) Maya said that the children had better go to bed early.
(4) Maya said that the children should better go to bed early.

82. Very few cities in India are as big as Hyderabad. This sentence can be written as :
(1) No other city is as big as Hyderabad.
(2) Hyderabad is the biggest city in India.
(3) Hyderabad is bigger than most other cities in India.
(4) Hyderabad not the biggest city in India.

83. Don't worry if I have been late tonight. The underlined part has to be replaced by :
(1) when I'll be
(2) if I am
(3) if I'll be
(4) when I'm

84. Don't be late, ............? Choose the suitable question tag.
(1) shall you.
(2) won't you.
(3) will you.
(4) do you.

# ENGLISH METHODOLOGY

85. Pick the correct statement about CCE in the Telangana state board.

(1) In an academic year, formative assessment is conducted four times and summative assessment is conducted three times.

(2) In an academic year, formative assessment is conducted four times and summative assessment is conducted two times.

(3) In an academic year, formative assessment is conducted two times and summative assessment is conducted two times.

(4) In an academic year, formative assessment is conducted four times and summative assessment is conducted one time.

86. This question helps in identifying the interpreting ideas, drawing inferences.

(1) Multiple choice question.

(2) Short answer question.

(3) Essay type question.

(4) Very short answer question.

87. 'Comprehensible input is the crucial and necessary ingredient for the acquisition of language'. This is associated with :

(1) Stephen Krashen

(2) Jean Piaget

(3) Pavlov

(4) Vygotsky

88. Note taking is associated with :

(1) writing

(2) reading

(3) speaking

(4) listening

89. This listening refers to the enjoyment and pleasure.

(1) Appreciative listening.

(2) Critical listening.

(3) Focused listening.

(4) Gist listening.

90. Arrange the stages of producing a syllabus.

A. Suggesting teaching strategies.

B. Evaluating the course and learners.

C. Formulation of objectives.

D. Learner description and needs.

E. Deciding on course contents.

(1) A, B, D, C, E

(2) D, A, B, E, C

(3) D, C, E, A, B

(4) B, A, C, D, E

## PART - IV : MATHEMATICS - CONTENT

91. Maximum day time temperatures of a city in a week are recorded as 25°C, 28°C, 27°C, 31°C, 29°C, 28°C and 28°C. Then, the average temperature of the week in that city is:

ఒక నగరంలో ఒక వారంపాటు గరిష్ఠ మధ్యాహ్న ఉష్ణోగ్రతలు వరుసగా 25°C, 28°C, 27°C, 31°C, 29°C, 28°C మరియు 28°C గా నమోదు అయ్యాయి. ఆ నగరంలో ఆ వారంలో నమోదైన సరాసరి ఉష్ణోగ్రత

(1) 25°C
(2) 26°C
(3) 28°C
(4) 24°C

92. If we add 5 to twice a number, we get 51. Then, the number is:

ఒక సంఖ్యను రెట్టింపు చేసి 5 కలిపిన 51 వస్తుంది. అయిన ఆ సంఖ్య

(1) 46
(2) 28
(3) 23
(4) 24

93. The number with which $3^{-5}$ should be multiplied so that the product becomes 729 is:

$3^{-5}$ ని ఏ సంఖ్యతో గుణిస్తే లబ్ధం 729 వస్తుంది.

(1) $3^{6}$
(2) $3^{9}$
(3) $3^{5}$
(4) $3^{11}$

94. 0.56 = .....

(1) $\frac{14}{50}$
(2) $\frac{14}{25}$
(3) $\frac{1}{56}$
(4) $\frac{1}{14}$

95. In a proportion 2 : 8 = 6 : $x$. Then, the value of $x$ is:

ఒక అనుపాతంలో 2 : 8 = 6 : $x$ అయితే, $x$ విలువ

(1) 48
(2) 16
(3) 24
(4) 12

96. The number of vertices in a kaleidoscope is:

కెలిడియోస్కోప్‌లో ఉండే అంచుల సంఖ్య

(1) 6
(2) 4
(3) 8
(4) 12

97. Which of the following is NOT a prime number?

కింది వాటిలో ప్రధాన సంఖ్య కానిది ఏది?

(1) 31
(2) 39
(3) 37
(4) 43

98. The LCM of two numbers is 16 and their product is 3888. Their HCF is:

రెండు సంఖ్యల క.సా.గు. 16 మరియు వాటి లబ్ధం 3888 అయితే వాటి గ.సా.భా.

(1) 48
(2) 98
(3) 243
(4) 164

99. The average of 4.4, 3.6 and 7.9 is:

4.4, 3.6 మరియు 7.9 యొక్క సరాసరి

(1) 5.3
(2) 3.7
(3) 5.9
(4) 4.4

100. The percentage increase in the area of a square, if its side is doubled, is:

ఒక చతురస్రం యొక్క భుజం పొడవు రెండు రెట్లు చేస్తే దాని వైశాల్యంలో పెరుగుదల శాతం

(1) 300%
(2) 150%
(3) 200%
(4) 400%

101. A cloth merchant bought a roll of cotton cloth of length 120m. He sold 49m 96cm of the cloth. The cloth left in the roll is:

(1) 60m 04cm
(2) 60m 96cm
(3) 70m 04cm
(4) 80m 96cm

ఒక వస్త్ర వ్యాపారి 120 మీ. పొడవు గల కాటన్ గుడ్డను కొనెను. దాని నుండి 49 మీ. 96 సెం.మీ. గుడ్డను అమ్మిన, ఇంకా మిగిలిన గుడ్డ పొడవు

(1) 60 మీ. 04 సెం.మీ.
(2) 60 మీ. 96 సెం.మీ.
(3) 70 మీ. 04 సెం.మీ.
(4) 80 మీ. 96 సెం.మీ.

102. Which of the following is a FALSE statement relating to data handling?

(1) The central angle of each sector in a pie chart is inversely proportional to the quantity that it represents.
(2) The numerical entries in the data are called observations.
(3) The arithmetic mean always lies between the highest and lowest observations of the data.
(4) Bimodal data contains two modes.

కింది వాటిలో దత్తాంశ నిర్వహణకు సంబంధించిన అసత్య వాక్యం ఏది?

(1) పై చార్ట్‌లోని ప్రతి సెక్టార్ కేంద్రం వద్ద చేసే కోణం, అది సూచించే రాశికి విలోమానుపాతంలో ఉంటుంది.
(2) సంఖ్యా రూపంలో నమోదు చేయబడ్డ దత్తాంశాన్ని పరిశీలనలు అంటారు.
(3) అంక మధ్యమం ఎల్లప్పుడూ దత్తాంశం యొక్క అత్యధిక మరియు అత్యల్ప పరిశీలనా విలువల మధ్యనే ఉంటుంది.
(4) ద్విబాహుళక దత్తాంశం రెండు బాహుళకాలు కలిగి ఉంటుంది.

**103.** Which of the following statement is **FALSE**?

(1) All rhombuses are kites.

(2) All rhombuses are parallelograms.

(3) All squares are rhombuses and also rectangles.

(4) All kites are rhombuses.

క్రింది వానిలో అసత్య వాక్యం ఏది?

(1) సమ చతుర్భుజాలన్నీ గాలిపటాలు.

(2) సమ చతుర్భుజాలన్నీ సమాంతర చతుర్భుజాలు.

(3) చతురస్రాలన్నీ సమ చతుర్భుజాలు మరియు దీర్ఘ చతురస్రాలు.

(4) గాలిపటాలన్నీ సమ చతుర్భుజాలు.

**104.** The two equal sides of an isosceles triangle are 5cm each and the other side is 4cm. Then, half of the perimeter (in cm) of the triangle is:

సమద్విబాహు త్రిభుజం యొక్క రెండు సమాన భుజాలు ఒక్కొక్కటి 5 సెం.మీ. మరియు మరొక భుజం 4 సెం.మీ. పొడవు కలిగి ఉన్నాయి. అయిన, ఆ త్రిభుజ చుట్టుకొలతలో సగం (సెం.మీ. లలో)

(1) 4.5

(2) 7

(3) 14

(4) 9

**105.** 1.07 [illegible] 0.02 = ......

(1) 2.14

(2) 1.014

(3) 2.014

(4) 1.0014

**106.** 40% of a number is 600. Then, the number is :

ఒక సంఖ్యలో 40%, 600 కి సమానమైన, ఆ సంఖ్య

(1) 1400

(2) 1200

(3) 1500

(4) 1600

**107.** Which of the following is a Pythagorean triplet?

క్రింది వాటిలో పైథాగరస్ త్రికము ఏది?

(1) 10, 24, 25

(2) 15, 37, 39

(3) 12, 48, 50

(4) 9, 12, 15

**108.** Descending order of 9.631, 9.694, 9.109 and 9.504 is :

9.631, 9.694, 9.109 మరియు 9.504 ల అవరోహణ క్రమం

(1) 9.694, 9.631, 9.109, 9.504

(2) 9.694, 9.631, 9.504, 9.109

(3) 9.504, 9.694, 9.631, 9.109

(4) 9.109, 9.504, 9.631, 9.694

109. One angle of $\Delta ABC$ is $50^\circ$ and other two angles are equal. Then, the measure of each equal angle is:

$\Delta ABC$యొక్క ఒక కోణం $50^\circ$ మరియు ఇతర రెండు కోణాలు సమానం. అయితే, రెండు సమాన కోణాలలో ప్రతి కోణం యొక్క కొలత

(1) $50^\circ$

(2) $65^\circ$

(3) $40^\circ$

(4) $130^\circ$

110. $\sqrt{576} - 2^3 = \ldots$

(1) 18

(2) 24

(3) 16

(4) 32

111. Suresh studies from 8:15pm to 9:30pm. Total time he studies (in minutes) is:

సురేష్ 8:15 pm నుండి 9:30 pm వరకు చదువుతాడు. అతను చదివే మొత్తం సమయం (నిమిషాలలో)

(1) 45

(2) 105

(3) 90

(4) 75

112. At what rate per annum will principle triples in 20 years?

ఏడాదికి ఏ రేటు వంతున 20 సంవత్సరాలలో మూడింతలు అగును?

(1) 10%

(2) 20%

(3) 12.5%

(4) 16%

113. A triangle with no line of symmetry is:

(1) isosceles right triangle.

(2) equilateral triangle.

(3) isosceles triangle.

(4) scalene triangle.

సౌష్ఠవ రేఖలు లేని త్రిభుజం

(1) సమద్విబాహు లంబకోణ త్రిభుజం

(2) సమబాహు త్రిభుజం

(3) సమద్విబాహు త్రిభుజం

(4) విషమబాహు త్రిభుజం

114. If a laddu weighs 50g, the number of laddus in 1 kg is:

ఒక లడ్డు బరువు 50 గ్రా. అయితే 1 కి.గ్రా. లో ఉండే లడ్డూల సంఖ్య

(1) 15

(2) 20

(3) 10

(4) 25

# MATHEMATICS METHODOLOGY

**115.** Match the following mathematics Resources and Activities:

| | Resources | Activities |
|---|---|---|
| A. | Mathematics Library | i. Showing by cutting and pasting paper that corresponding and alternate angles are equal. |
| B. | Mathematics Laboratory | ii. Preparing students for competitive examinations in Mathematics. |
| C. | Mathematical Box | iii. Studying mathematics dictionaries. |
| D. | Mathematics Club | iv. Taking anywhere and doing mathematical activities. |

క్రింది గణిత వనరులు - కృత్యాలను జతపర్చండి.

| | వనరులు | కృత్యాలు |
|---|---|---|
| A. | గణిత గ్రంథాలయం | i. పేపర్‌ని కత్తిరించి అతికించడం ద్వారా సదృశ, ఏకాంతర కోణాలు సమానం అని చూపడం |
| B. | గణిత ప్రయోగశాల | ii. గణిత పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడం |
| C. | గణిత పేటిక | iii. గణిత నిఘంటువులను చదువుకోవడం |
| D. | గణిత క్లబ్ | iv. ఎక్కడికైనా తీసుకెళ్లి గణిత కృత్యాలు చేయడం |

Choose the correct answer:

సరైన జవాబును ఎంచుకోండి.

(1) A-iv, B-ii, C-i, D-iii
(2) A-iii, B-ii, C-iv, D-i
(3) A-ii, B-iii, C-i, D-iv
(4) A-iii, B-i, C-iv, D-ii

**116.** Read the following statements :

*Statement I :* The assessment is flexible and it can be modified as needed.

*Statement II :* The evaluation will be static, whereby the results will be in the form of a pass.

Choose the correct answer:

(1) Both the statements are false.
(2) Statement I is true and Statement II is false.
(3) Statement I is false and Statement II is true.
(4) Both the statements are true.

క్రింది వాక్యాలను చదవండి.

వాక్య I : మదింపు సరళమైనది, అవసరాన్ని బట్టి దీనిని మార్పు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది.

వాక్య II : మూల్యాంకనం స్థిరమైనదిగా ఉంటుంది. దీని ద్వారా వచ్చే ఫలితాలు ఉత్తీర్ణత రూపంలో ఉంటాయి.

సరైన జవాబును ఎంచుకోండి.

(1) రెండు వాక్యాలు అసత్యం.
(2) వాక్య I సత్యం మరియు వాక్య II అసత్యం.
(3) వాక్య I అసత్యం మరియు వాక్య II సత్యం.
(4) రెండు వాక్యాలు సత్యం.

117. A student "read a train timetable and was able to tell which train would arrive and when". This is:
(1) Mathematisation
(2) Time management
(3) Quantification
(4) Generalization

ఒక విద్యార్థి 'రైలు టైమ్‌టేబుల్‌ను చదివి, ఏ రైలు ఎప్పుడు వస్తుందో చెప్పగలిగాడు'. ఇది
(1) గణితీకరణ
(2) సమయపాలన
(3) పరిమాణీకరణ
(4) సాధారణీకరణ

118. "A student explained the concept of Measurement using a basic unit", then the academic standard attained by the student is:
(1) Connections.
(2) Problem solving.
(3) Reasoning and proof.
(4) Communication.

'ఒక విద్యార్థి ప్రామాణిక యూనిట్ సహాయంతో కొలత భావనను వివరించాడు.' అయితే ఆ విద్యార్థి సాధించిన విద్యా ప్రమాణం
(1) సంధానం చేయడం
(2) సమస్యా సాధన
(3) కారణాలు చెప్పడం - నిరూపణలు చేయడం
(4) వ్యక్తపరచడం

119. "Derive $I = \frac{PTR}{100}$". The most suitable method to teach this problem is:
(1) Analytic method.
(2) Inductive method.
(3) Deductive method.
(4) Activity-based method.

'$I = \frac{PTR}{100}$ ను ఉత్పాదించండి.' ఈ సమస్య బోధనకు అత్యంత అనువైన పద్ధతి.
(1) విశ్లేషణ పద్ధతి
(2) ఆగమన పద్ధతి
(3) నిగమన పద్ధతి
(4) కృత్యాధార పద్ధతి

120. Identify the advantages of the unit plan from the following:
(A) The unit can be completed within the allotted time.
(B) It is possible to provide necessary teaching and learning materials.
(C) Teachers prepare in advance to create various activities according to the academic standards.
(D) A comprehensive vision will be developed on what concepts and what skills students should acquire in mathematics in an academic year.

Choose the correct answer:
(1) All A, B, C & D.
(2) A & B only.
(3) A, B & C only.
(4) B, C & D only.

క్రింది వానిలో యూనిట్ పథకం వల్ల ప్రయోజనాలను గుర్తించండి.
(A) నిర్ణీత సమయములో యూనిట్ పూర్తి చేయడానికి వీలవుతుంది.
(B) కావలసిన బోధనాభ్యసన సామగ్రిని సమకూర్చుకోవడానికి వీలవుతుంది.
(C) విద్యా ప్రమాణాలకు అనుగుణంగా వివిధ కృత్యాలను రూపొందించుకోవడానికి ఉపాధ్యాయులు ముందుగానే సంసిద్ధులౌతారు.
(D) ఒక విద్యా సంవత్సరంలో విద్యార్థులు గణితంలో ఏ భావనలు, ఏ నైపుణ్యాలు సముపార్జించుకోవాలనే సమగ్ర దృష్టి ఏర్పడుతుంది.
(1) A, B, C & D లు అన్నీ
(2) A & B మాత్రమే
(3) A, B & C మాత్రమే
(4) B, C & D మాత్రమే

## PART - V : ENVIRONMENTAL SCIENCE - CONTENT

**121.** One of the following is NOT a factor of water pollution.
(1) Biodegradable wastes
(2) Heat
(3) Sediment
(4) Chloro Fluoro Carbons

క్రింది వానిలో నీటి కాలుష్య కారకం కానిది
(1) జీవసంబంధ వ్యర్థాలు
(2) ఉష్ణం
(3) అవక్షేపం
(4) క్లోరోఫ్లోరో కార్బన్‌లు

**122.** Identify the non-renewable energy resources from the following.
(1) Fossil fuels
(2) Wind energy
(3) Hydel energy
(4) Solar energy

క్రింది వానిలో పునరుద్ధరింపబడని శక్తి వనరులను గుర్తించండి.
(1) శిలాజ ఇంధనాలు
(2) పవన శక్తి
(3) జల శక్తి
(4) సౌర శక్తి

**123.** In humans it excretes urine from urinary bladder to outside the body.
(1) Ureters
(2) Malpighian tubules
(3) Urethra
(4) Renal tubules

మానవులలో దీని ద్వారా మూత్రాశయం నుండి మూత్రం బయటకు విసర్జింపబడుతుంది.
(1) మూత్ర నాళికలు
(2) మాల్పీజియన్ నాళికలు
(3) ప్రసేకం
(4) వృక్క నాళికలు

**124.** In humans the inhaled air goes from the nasal cavity into this :
(1) Pharynx
(2) Bronchus
(3) Trachea
(4) Larynx

మానవులలో పీల్చిన గాలి నాశికా కుహరం నుండి దీనిలోకి వెళ్తుంది.
(1) గ్రసని
(2) శ్వాసనాళం
(3) వాయునాళం
(4) స్వరపేటిక

**125.** Pulmonary artery arises from upper part of this chamber of human heart.
(1) Right auricle
(2) Left auricle
(3) Left ventricle
(4) Right ventricle

మానవుని గుండె యొక్క ఈ గది పై భాగం నుండి పుపుస ధమని బయలుదేరుతుంది.
(1) కుడి కర్ణిక
(2) ఎడమ కర్ణిక
(3) ఎడమ జఠరిక
(4) కుడి జఠరిక

**126.** The enzyme present in saliva.
(1) Lipase
(2) Ptyalin
(3) Pepsin
(4) Trypsin

లాలాజలంలో ఉండే ఎంజైమ్
(1) లైపేజ్
(2) టయలిన్
(3) పెప్సిన్
(4) ట్రిప్సిన్

127. 'X' travelled from Hyderabad to Goa. For which, 'X' travelled in this direction.

(1) West

(2) North

(3) South

(4) East

'X' హైదరాబాద్ నుండి గోవా వరకు ప్రయాణించింది. దీనికోసం, 'X' ఈ దిశలో ప్రయాణించింది.

(1) పడమర

(2) ఉత్తరం

(3) దక్షిణం

(4) తూర్పు

128. The Toll Free Number 1098 is related to :

(1) Women Helpline

(2) Traffic Help Line

(3) Child Line

(4) Blood Bank

టోల్ ఫ్రీ నంబర్ 1098 దీనికి సంబంధించినది.

(1) మహిళా హెల్ప్‌లైన్

(2) ట్రాఫిక్ హెల్ప్‌లైన్

(3) చైల్డ్ లైన్

(4) బ్లడ్ బ్యాంక్

129. The parliament alone makes the laws on these subjects.

(1) Agriculture, Hospitals and Dispensaries.

(2) The rules and regulations relating to the telephone and postal system.

(3) Kendriya Vidyalayas and Central Schools.

(4) Irrigation, Police and Health Care.

ఈ సబ్జెక్టులపై పార్లమెంటు మాత్రమే చట్టాలను చేస్తుంది.

(1) వ్యవసాయం, ఆసుపత్రులు మరియు డిస్పెన్సరీలు

(2) టెలిఫోన్ మరియు పోస్టల్ వ్యవస్థకు సంబంధించిన నియమాలు మరియు నిబంధనలు

(3) కేంద్రీయ విద్యాలయాలు మరియు కేంద్ర పాఠశాలలు

(4) నీటిపారుదల, పోలీసు మరియు ఆరోగ్య సంరక్షణ

130. The Shop Keeper breached an agreement with regarding the purchase of goods. The customer filed the civil case against the shop keeper and was not happy with the Judgment given by the Junior Civil Judge at Divisional Level. Then, he can make an appeal in this court.

(1) District Court

(2) Session's Court

(3) High Court

(4) Asst. Session's Court

వస్తువుల కొనుగోలుకు సంబంధించి షాప్ కీపర్ ఒప్పందాన్ని ఉల్లంఘించాడు. కొనుగోలుదారు షాప్ కీపర్ పై సివిల్ కేసును దాఖలు చేసాడు మరియు డివిజనల్ స్థాయిలో జూనియర్ సివిల్ జడ్జి ఇచ్చిన తీర్పుతో కొనుగోలుదారు సంతృప్తి చెందలేదు. అప్పుడు, అతను ఈ కోర్టులో అప్పీల్ చేయవచ్చు.

(1) జిల్లా కోర్టు

(2) సెషన్ కోర్టు

(3) హైకోర్టు

(4) అసిస్టెంట్ సెషన్స్ కోర్టు

131. Identify the modified root from the following.
(1) Turmeric
(2) Potato
(3) Sweet potato
(4) Ginger
కింది వానిలో వేరు రూపాంతరాన్ని గుర్తించండి.
(1) పసుపు
(2) ఆలుగడ్డ
(3) చిలగడదుంప
(4) అల్లం

132. This vitamin deficiency causes 'Pellagra'.
(1) Niacin
(2) Folic acid
(3) Biotin
(4) Thiamine
ఈ విటమిన్ లోపం వల్ల 'పెల్లెగ్రా' వ్యాధి కలుగుతుంది.
(1) నియాసిన్
(2) ఫోలిక్ ఆమ్లం
(3) బయోటిన్
(4) థయామిన్

133. 'In angiosperms fruits' develop from :
(1) Emrbyo sac
(2) Ovule
(3) Embryo
(4) Ovary
ఆవృత బీజ మొక్కలలో ఫలంగా అభివృద్ధి చెందే భాగం
(1) పిండకోశం
(2) అండం
(3) పిండం
(4) అండాశయం

134. The number of canines in an adult human having 32 teeth.
32 దంతాలు ఉన్న ప్రౌఢ మానవునిలో రదనికల సంఖ్య
(1) 12
(2) 4
(3) 6
(4) 8

135. The most abundant gas in the atmosphere is :
(1) Carbon dioxide
(2) Oxygen
(3) Nitrogen
(4) Hydrogen
వాతావరణంలో సమృద్ధిగా లభించే వాయువు
(1) కార్బన్ డయాక్సైడ్
(2) ఆక్సిజన్
(3) నైట్రోజన్
(4) హైడ్రోజన్

136. The following disease is transmitted through air.
(1) Dengue
(2) Tuberculosis
(3) Cholera
(4) Malaria
కింది వానిలో గాలి ద్వారా వ్యాపించే వ్యాధి
(1) డెంగ్యూ
(2) క్షయ వ్యాధి
(3) కలరా
(4) మలేరియా

137. As per the UN Convention on Child Rights, 1989, one of the following is not the Child Right.
(1) Right to get protection from the illegal activities of the child.
(2) Right to gain Knowledge and get awareness of the world.
(3) Right to protection from violence and harmful incidents.
(4) Right to get protection from harmful medicines.

బాలల హక్కులపై UN కన్వెన్షన్, 1989 ప్రకారం, కింది వాటిలో బాలల హక్కు కానిది.
(1) పిల్లలు చట్ట విరుద్ధ కార్యకలాపాల నుండి రక్షణ పొందే హక్కు.
(2) విషయం పరిజ్ఞానం పెంచుకోవడం మరియు ప్రపంచం గురించి అవగాహన పెంచుకునే హక్కు.
(3) హింస మరియు హానికరమైన సంఘటనల నుండి రక్షణ పొందే హక్కు.
(4) హానికరమైన మందుల నుండి రక్షణ పొందే హక్కు.

138. King Ashoka, the Mouryan emperor, appointed these officers to solve the problems arising between the people.
(1) Nayakas
(2) Mansabdars
(3) Patla
(4) Dhammamahamathrulu

మౌర్య చక్రవర్తి అయిన అశోక రాజు, ప్రజల మధ్య తలెత్తే సమస్యలను పరిష్కరించడానికి ఈ అధికారులను నియమించాడు.
(1) నాయకాలు
(2) మన్సబ్దార్లు
(3) పాట్లలు
(4) ధమ్మ మహా మంత్రులు

139. The Nizam of Hyderabad continued as Raj Pramukh for the state of Hyderabad upto 1956.
(1) Mir Akbar Ali Khan
(2) Mir Osman Ali Khan
(3) Nizam Ali Khan
(4) Mir Tahniyath Khan

ఈ హైదరాబాద్ నిజాం 1956 వరకు హైదరాబాద్ రాష్ట్రానికి రాజ్ ప్రముఖ్‌గా కొనసాగాడు.
(1) మీర్ అక్బర్ అలీ ఖాన్
(2) మీర్ ఉస్మాన్ అలీ ఖాన్
(3) నిజాం అలీ ఖాన్
(4) మీర్ తహ్నియాత్ ఖాన్

140. In 1919, the British Government passed the Rowlatt Act. It empowered the British Government.
(1) To arrest the people who broke the salt laws.
(2) To declare independence to India.
(3) To arrest anyone without warrant and imprison without trial.
(4) To support the Khilafat Movement.

1919లో, బ్రిటీష్ ప్రభుత్వం రౌలట్ చట్టాన్ని ఆమోదించింది. ఇది బ్రిటీష్ ప్రభుత్వానికి ఈ అధికారంను ఇచ్చింది.
(1) ఉప్పు చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను అరెస్టు చేయడం.
(2) భారతదేశానికి స్వాతంత్ర్యంను ప్రకటించడం.
(3) ఎటువంటి వారెంట్ లేకుండా ఎవరినైనా అరెస్టు చేయడం మరియు విచారణ లేకుండా జైలులో పెట్టడం.
(4) ఖిలాఫత్ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం.

141. Identify the INCORRECT statement regarding the Latitudes is :

(1) The Tropic of Cancer is passing through India.

(2) The Equator is the largest among all the latitudes.

(3) The Equator divides the Earth into two equal halves.

(4) There are 180 latitudes on either side of the Equator.

కింది వాటిలో, అక్షాంశాలకు సంబంధించి సరికాని స్టేట్మెంట్

(1) కర్కాటక రేఖ భారతదేశం గుండా వెళుతోంది.

(2) అక్షాంశాలలో భూమధ్యరేఖ అతి పెద్దది.

(3) భూమధ్యరేఖ భూమిని రెండు సమాన భాగాలుగా విభజిస్తుంది.

(4) భూమధ్యరేఖకు ఇరువైపులా 180 అక్షాంశాలు ఉంటాయి.

142. Identify the correct pair from the following.

(1) Satya Shodak Samaj - Jyothiba Phule.

(2) Brahma Samaj - Swamy Dayananda Saraswati.

(3) Arya Samaj - Atmaram Keshab Chandra Sen.

(4) Prarthana Samaj - Raja Ram Mohan Roy.

కింది వాటిలో సరైన జతను గుర్తించండి.

(1) సత్య షోదక్ సమాజ్ - జ్యోతిబా ఫూలే

(2) బ్రహ్మ సమాజం - స్వామి దయానంద సరస్వతి

(3) ఆర్య సమాజ్ - ఆత్మారామ్ కేశబ్ చంద్ర సేన్

(4) ప్రార్థన సమాజ్ - రాజా రామ్ మోహన్ రాయ్

143. The Eastern edges of the Deccan Plateau is :

(1) The Western Ghats and The Eastern Ghats.

(2) The Mahadev and The Kaimur Range.

(3) The Satpura Range and The Nilgiri Hills.

(4) Nilgiri Mountains and The Western Ghats.

దక్కన్ పీఠభూమి తూర్పు అంచున ఈ పర్వతాలు ఉన్నాయి.

(1) పశ్చిమ కనుమలు & తూర్పు కనుమలు

(2) మహాదేవ్ మరియు కైమూర్ రేంజ్

(3) సాత్పురా శ్రేణి & నీలగిరి కొండలు

(4) నీలగిరి పర్వతాలు & పశ్చిమ కనుమలు

144. The amount of rainfall is very high along the west coast due to the presence of :

(1) Upper Atmospheric circulation.

(2) The Arabian Sea on the west coast.

(3) The Western Ghats.

(4) Depressions and cyclones throughout the year.

ఇవి ఉండటం వల్ల పశ్చిమ తీరం వెంబడి వర్షపాతం చాలా ఎక్కువగా ఉంటుంది.

(1) ఉపరితల గాలి ప్రసరణ

(2) పశ్చిమ తీరంలో అరేబియా సముద్రం

(3) పశ్చిమ కనుమలు

(4) సంవత్సరం పొడవునా ఏర్పడే వాయుగుండాలు మరియు తుఫానులు

# ENVIRONMENTAL SCIENCE - METHODOLOGY

145. 'Executing' and 'Finding' are the sub-categories of the following cognitive process dimension respectively.

(1) Applying; Analysing.

(2) Remembering ; Understanding.

(3) Understanding; Applying.

(4) Applying; Remembering.

'నిర్వహించుట' మరియు 'కనుగొనుట' అనునవి వరుసగా జ్ఞానాత్మక ప్రక్రియ పరిమాణంలోని సబ్-కేటగిరీలు

(1) అన్వయించుట; విశ్లేషించుట

(2) గుర్తుకు తెచ్చుకొనుట; అవగాహన పొందుట

(3) అవగాహన పొందుట; అన్వయించుట

(4) అన్వయించుట; గుర్తుకు తెచ్చుకొనుట

146. 'Telling reasons' and 'Classifying based on the criteria' are the learning indicators of this Academic standard.

(1) Information skills, Projects.

(2) Conceptual understanding.

(3) Questioning-Hypothesis.

(4) Experiments-Field observation.

'కారణాలు చెప్పుట' మరియు 'లక్షణాల ఆధారంగా వర్గీకరించుట' అను అభ్యసన సూచికలు ఈ విద్యా ప్రమాణానికి చెందినవి.

(1) సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టులు

(2) విషయావగాహన

(3) ప్రశ్నించుట - పరికల్పనలు చేయుట

(4) ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

**147.** Identify the visual teaching aid from the following.

(1) Computer

(2) Television

(3) Film strip

(4) Radio

కింది వానిలో దృశ్య బోధనోపకరణాన్ని గుర్తించండి.

(1) కంప్యూటర్

(2) టెలివిజన్

(3) ఫిల్మ్‌స్ట్రిప్

(4) రేడియో

**148.** This is a child centred teaching method.

(1) Historical method.

(2) Lecture method.

(3) Lecture cum demonstration method.

(4) Heuristic method.

ఇది విద్యార్థి కేంద్రక బోధనా పద్ధతి

(1) చారిత్రాత్మక పద్ధతి

(2) ఉపన్యాస పద్ధతి

(3) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

(4) అన్వేషణా పద్ధతి

**149.** This type of evaluation is conducted before the commencement of teaching learning process and is used to know the strengths and weaknesses of the students.

(1) Prognostic evaluation.

(2) Diagnostic evaluation.

(3) Formative evaluation.

(4) Summative evaluation.

బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభించే ముందు విద్యార్థుల యొక్క సామర్థ్యాలను, బలహీనతలను తెలుసుకోవడానికి ఉపయోగించే మూల్యాంకనం

(1) ప్రాయుక్తిక మూల్యాంకనం

(2) లోపనిర్ధారణ మూల్యాంకనం

(3) నిర్మాణాత్మక మూల్యాంకనం

(4) సంగ్రహణాత్మక మూల్యాంకనం

**150.** This committee/commission recommended first time for introducing Environmental Studies (EVS) as a core subject at primary level instead of teaching General Science and Social Studies separately.

(1) Secondary Education Commission (1952-53).

(2) Indian Education Commission (1964-66).

(3) Iswari Bhai Patel Committee (1977).

(4) Prof. Yashpal Committee (1993).

ప్రాథమిక స్థాయిలో సాంఘిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలను విడివిడిగా బోధించడానికి బదులు పరిసరాల విజ్ఞానం (EVS) అను పేరుతో ఒక ప్రధాన విషయుంగా బోధింపబడాలని ప్రప్రథమంగా సూచించిన కమిటీ/కమీషన్

(1) సెకండరీ విద్యా కమీషన్ (1952–53)

(2) భారతీయ విద్యా కమీషన్ (1964–66)

(3) ఈశ్వరీ భాయ్ పటేల్ కమిటీ (1977)

(4) ప్రొ. యశ్‌పాల్ కమిటీ (1993)